


అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 29 జూన్ 2026 పేజీలు : 04


# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎల్ఏలే కీలకం

## -ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



బి ఎల్ ఎ ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

రాయదుర్గం జూన్ 28 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ బీఎల్ఏలు (బూత్ లెవల్ ఏజెంట్లు) అత్యంత కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా కార్యక్రమంలో బిఎల్ఏ లు, వార్డు ఇన్చార్జిల పాత్ర, రాబోయే స్థానిక సంస్థల్లో ఎదురయ్యే సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలను గురించి వివరించారు. ఎన్నికల నిర్వహణలో బూత్ స్థాయి వ్యవస్థే పార్టీ విజయానికి బలమైన పునాది అవుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు మీ ద్వారానే నడిపిస్తామన్నారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతగా తీసుకోవాలని సూచిస్తూ, ప్రతి బీఎల్ఏ తమ పరిధిలోని ఓటర్ల వివరాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూసే బాధ్యత మీపై ఉందని చెప్పారు. జూలై 14 వరకు కొనసాగనున్న డోర్ టు డోర్ ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధగా పాల్గొనాలన్నారు. ఒకవేళ మీ వల్ల పొరపాటున తప్పులు ఎక్కడైనా జరిగి ఉంటే వాటిని సవరించుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ ప్రక్రియలో వార్డు ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు, క్లస్టర్ ఇన్చార్జులు, బీఎల్‌ఏలు సమన్వయంతో పనిచేస్తూ ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఏ మాత్రం నిర్లక్ష్యం జరిగినా స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయంగా నష్టం ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. పార్టీ ప్రతిష్టను, గౌరవాన్ని పెంచుతూ, ప్రజల్లో బలమైన స్థానంలో ఉన్న వారికే భవిష్యత్‌లో అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని, ఆ నమ్మకాన్ని ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లి అనుకూల ఓటును సంపాదించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని సూచించారు. అందరూ కలిసికట్టుగా కష్టపడి పనిచేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయభేరి మోగించడం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టరు ఇంఛార్జిలు పోరాళ్ల పురుషోత్తం, ఇనాయత్, మాజీ కౌన్సిలర్లు నటకశాల హనుమంతు, బండి భారతి, ప్రశాంతి, కడ్డిపూడి మహబూబ్ బాషా, బుదురు తిప్పేస్వమి, భలే శంకర్, గుద్దిటి లోకేష్, రావుత్ రాజశేఖర్, ఎల్లప్ప, నాగరాజు నాయక్, జమీల్ ఖాన్, డబ్బిడి శివ, కావలి రవి తదితరులు పాల్గొన్నారు.

# రెండు పోలియో చుక్కలు

## ప్రతి చిన్నారి నిండు జీవితానికి శ్రీరామరక్ష

### పోలియో చుక్కలు వేసిన మంత్రి సవిత

పెనుకొండ జూన్ 28 ప్రభాతవార్త

రెండు పోలియో చుక్కలు ప్రతి చిన్నారి నిండు జీవితానికి శ్రీరామరక్ష అని మంత్రి సవిత తెలిపారు. ఆదివారం విజయవాడ మధురానగర్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ రమణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్లలోపు చిన్నారుల కోసం రూ.6.20 కోట్ల వ్యయంతో 68.67 లక్షల పోలియో డోసులను సిద్ధం చేసినట్లు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 1,31,298 మంది సిబ్బంది సహకారంతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలకు సులభంగా సేవలు అందించేందుకు అన్ని జిల్లాల్లో 29,873 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, వార్డులు, ఆసుపత్రుల్లో కూడా పోలియో చుక్కలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



పోలియో చుక్కలు వేస్తున్న మంత్రి సవిత

# మీ కేసులపై ప్రమాణానికి సిద్ధమా..

**- నీ కొడుకు భవిష్యత్తుపై దృష్టి సారించు - రాజకీయాలను రాజకీయంగానే చేద్దాం.. - మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి**

అనంతపురం సిటీ, జూన్ 28 ప్రభాతవార్త

వైసిపి పాలనలో తనపై 70 కేసులు నమోదు చేశారని పదే పదే చెప్పుకుంటున్న జెసి ప్రభాకర్‌రెడ్డి, ఆ కేసులు ఎందుకు నమోదు అయ్యాయో దేవుని సన్నిధిలో ప్రమాణానికి సిద్ధమా అని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సవాల్ విసిరారు. జిల్లా వైసిపి కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం తాడిపత్రిలో శాంతి యుత దీక్షకు వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వైసిపి సమన్వయ కర్తలు మద్దతు ప్రకటించారన్నారు. అయితే దీనిపై మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్‌రెడ్డి, వైసిపి సమన్వయ కర్తలు అనంత వెంకటరామిరెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి తలారి రంగయ్యలపై చేసి అసభ్య కరంగా ధూషించడం సరి కావన్నారు. వారిపై చేసిన దూషణలు జెసి ప్రభాకర్‌రెడ్డి వ్యక్తిగతమా.., చంద్ర బాబునాయుడు, నారాలోకేష్ సూచనలతో చేసిన దూషణలా అని ఆయన ప్రశ్నించారు. జెసి ప్రభాకర్ రెడ్డి టిడిపి ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలు ఏపీ చేయరని, కేవలం వ్యక్తిగత ప్రోగ్రాంలు మాత్రమే చేస్తుంటారని ఆయన విమర్శించారు. రెండేళ్ల కూటమి పాలనపై రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగానే తాడిపత్రిలో కూడా నిరసన కార్యక్రమం చేపడితే పోలీసులు అనుమతించ లేదని, దీనిని నిరసిస్తూ ఎస్పీ కార్యాలయం ఎదుట తాను నిరసన వ్యక్తం చేశానన్నారు. అయితే జేసి ప్రభాకర్‌రెడ్డి పోలీసుస్టేషన్‌ఎదుట ధర్నా చేసి, అక్కడే స్నానం చేసి పోలీసులపై ఒత్తిడి తెచ్చి తనపై అక్రమ కేసులు నమోదు చేయించారని విమర్శించారు. కానీ పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన చేపట్టిన జెసి ప్రభాకర్‌రెడ్డి పైన మాత్రం పోలీసులు కేసులు నమోదు చేయలేదని ఆయన విమర్శించారు. తాడిపత్రి నియోజకవర్గంలో వైసిపి శ్రేణులపై టీడీపీ నేతలు దాడులు చేస్తారని బాధితులు ఫిర్యాదులు చేసినా కేసులు నమోదు చేయకపోయినా, బాధితులపైనే కౌంటర్ కేసులు నమోదు చేస్తారని ఆయన విమర్శించారు. వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిపై జెసి ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యక్తిగత విమర్శలు సమంజసం కాదని, జెసి కుటుంబం కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు వారి కుటుంబం రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్దిలో అనంత వెంకటరామిరెడ్డి తోడుగా నిలిచి నీకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చారన్నది గుర్తించు కోవాలని సూచించారు. తాడిపత్రిలో ఐపిఎస్ అధికారి ఉన్నా లాండర్ ఆర్డర్ కాపాడటం లేదన్నారు. గతంలో తాడిపత్రి పోలీస్‌స్టేషన్‌కు తాళం వేసిన చరిత్ర జెసి కుటుంబానికి ఉందన్నారు. వైసిపి హయాంలో తాను నష్టపోయానిన, జెసి ప్రభాకర్‌రెడ్డి యాక్టింగ్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వారసులు రాజకీయాల్లోకి రావాలని కోరుకోవడం సహజమని, అయితే జెసి ప్రభాకర్‌రెడ్డి కొడుకు ఎమ్మెల్యే అయినా ఆయనను భయటికి రాకుండా చూస్తున్నారన్నారు. ఈ వయస్సులో సలహాలు, సూచనలు ఇవ్వాలని, కొడుకును ప్రజలలో తిప్పితే రానున్న రోజుల్లో మరింత మంచి నేతగా ఎదిగే అవకాశం ఉందని గుర్తించాలన్నారు. కొడుకు భవిష్యత్తు, రాజకీయం గురించి ఆలోచన చేయాలని కక్షలు, కార్పణ్యాలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. తనపై 70 కేసులు నమోదు చేశారని చెప్పుకుంటున్నారని, నీపై నమోదైన కేసులు చట్టం పని చట్టం చేసిందే తప్పా మేము చేసిందేమీ లేదని ఆయన స్పష్టం చేశారు, నీ పై కేసులు బనాయించాలనుకుంటే 300లకుపైగా కేసులు నమోదై ఉండేవని ఆయన పేర్కొన్నారు. స్క్రాప్ కింద బిఎస్-4 వాహనాలను కొనుగోలు చేసి వాటిని మార్చింది వాస్తవం కాదా, ఫోర్జరీ ఎన్‌ఓసిలు తయారు చేసింది నిజం కాదా అని, నీవు తప్పులు చేసి వాటిపై కేసులు నమోదైతే సానుభూతి కోసం మాపై నిందలు వేస్తావా అని ఆయన ప్రశ్నించారు. దీనిపై నీవు నమ్మే శ్రీకాళహస్తీశ్వరుడుపైన కాని, మేము నమ్మే వేంకటేశ్వర స్వామిపై కాని ప్రమాణానికి సిద్ధమా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా రాజకీయాలను రాజకీయంగానే చేద్దామని, నీవు విరమిస్తే నేను కూడా విరమిస్తానని ఆయన సూచించారు. అదే విధంగా తాడిపత్రి తరహాలోనే ప్రశాంతంగా ఉన్న ఇతర నియోజకవర్గాల్లో కూడా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా కార్యకర్తలను రెచ్చగొడుతుండటం సమంజసం కాదన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

# ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ప్లాట్‌ఫామ్ పనులు పూర్తీ చేయరా..?!

- గుంతలు తవ్వి కంకరవేసి వదిలేయడంతో ప్రజలకు అవస్థలు
- రోడ్డులో వాహనాల రాకపోకలకు, పాదచారులకు ఇబ్బందులు
- దాదాపు పక్షం రోజులుగా అంగులం ముందుకు కదలని పనులు
- ఆర్అండ్‌బీ శాఖ అధికారుల వైఖరిపై మండిపడుతున్న ప్రజలు



ఈశ్వరమ్మ ఆలయ ఆర్చ్‌వద్ద ప్లాట్‌ఫామ్ ఏర్పాటుకు కంకరవేసి వదిలేసిన దృశ్యం

ఉరవకొండ, జూన్ 28 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా పాదచారుల కోసం ఏర్పాటు చేస్తున్న ప్లాట్‌ఫామ్ పనులు దాదాపు పక్షం రోజులుగా ఆగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదురొ్కంటున్నారు. ప్లాట్‌ఫామ్ ఏర్పాటు కోసం అడుగులలోతు గుంతలుతీసి అందులో కంకరపోసి వదిలేసిన కారణంగా వాహనాల రాకపోకలకు, పార్కింగ్‌కు ఇబ్బందులు కలుగుతుండగా పాదచారులకు అవస్థలు తప్పడంలేదు. వివరాల్లోకి వెళితే...

పట్టణంలోని బళ్లారి బైపాస్ రోడ్డు మొదలు మల్లేశ్వర సినిమా హాల్ వరకు 1.4 కిలోమీటర్ల మేర ఫుట్‌పాత్ ఏర్పాటు పనులు గత మే నెలలో ప్రారంభించారు. అయితే పనులు మాత్రం ఒక క్రమ పద్దతిలో జరుగడంలేదని విమర్శలు ఉన్నాయి. కొన్ని రోజులు గుంతలు తవ్వి వదిలేయగా ఈనెల రెండో వారం గుంతల తవ్వకాలు పూర్తీచేసి అందులో కంకవేసి వదిలేశారు. పనులు ఆపివేసి దాదాపు పక్షం రోజులు కావస్తుండగా వాహనదారులు, పాదచారులు, దుకాణదారులకు ఇబ్బందులు తప్పడంలేదు. గత 2017లో స్థానిక బళ్లారి బైపాస్ రోడ్డు నుండి వ్యవసాయ మార్కెట్ యార్డు వరకు రోడ్డు వెడల్పు పనులు జరుగగా ఆక్రమణల తొలగింపులు లోపభూయిష్టంగా, ఇష్టారాజ్యంగా కొనసాగిన విషయం తెలిసిందే. అప్పుడే రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్ ఏర్పాటుచేసి అక్కడక్కడ మూత్ర శాలలు సైతం నిర్మించాల్సి ఉండగా దాదాపు 10 సంవత్సరాల తరువాత ఇప్పుడు ఫుట్‌పాత్ పనులు ప్రారంభించారు. ప్రధాన రహదారిలో చేపట్టిన పనులను ప్రజలు ఇబ్బందులు పడకుండా వేగవంతంగా పూర్తీ చేయాల్సిందిపోయి నత్తనడకన కొనసాగిస్తుండటంపట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. పనులు ప్రారంభమై దాదాపు రెండు నెలలు పూర్తీ కావస్తోందని ఇంకెపుడు పనులు పూర్తీ అవుతాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రోడ్డుకు సమాంతరంగా బ్రిక్స్ పరిచి ఫుట్‌పాత్ ఏర్పాటు చేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆ ప్రదేశం కూడా వాహనాల పార్కింగ్‌కు మాత్రమే ఉపయోపడుతుందిగాని పాదచారులకు ఎలాంటి ఉపయోగం ఉండదని ప్రజలు చెబుతున్నారు. ప్రధాన రోడ్డుకు రెండు మూడు ఇంచుల ఎత్తులో ఫుట్‌పాత్ ఏర్పాటు చేసి ఫుట్‌పాత్‌పై వాహనాలు ఎక్కించకుండా ఇనుప రెయిలింగ్ ఏర్పాటు చేస్తే పాదచారులకు ఉపయోగకరంగా ఉంటుందని అంటున్నారు. అదే క్రమంలో పట్టణంలో విపరీతంగా ఉన్న వాహనాల పార్కింగ్ సమస్యకు కూడా ఆర్అండ్‌బీశాఖ పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.



ప్లాట్‌ఫామ్ కోసం తవ్విన గుంతల్లో వేసిన కంకరలోనే కవితా హోటల్ కూడలిలో అతికష్టం మీద వాహనాలు నిలిపిన దృశ్యం

# పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

## - జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



పోలియో చుక్కలు వేస్తున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్య సాయి జిల్లా , జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి

పోలియో రహితసమాజ నిర్మాణమే లక్ష్యమని ఇందుకోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, రెండు పోలియో చుక్కలు జీవితాంతం పిల్లలకు రక్షణగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఎనుమలపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని కొంతమంది చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు వేయించే ఈ రెండు చుక్కలు వారిని పోలియో బారిన పడకుండా జీవితాంతం రక్షిస్తాయన్నారు. భారత ప్రభుత్వం, రాష్ట్ర వైద్యారోగ్య శాఖలు ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ ప్రాణాంతక వ్యాధి నుండి శాశ్వత రక్షణను అందించడానికి ప్రత్యేక పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 5 ఏళ్ల లోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేసే విధంగా కార్యక్రమం నిర్వహణకు ముందస్తు చర్యలు తీసుకొని సిబ్బందికి వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 1011 పోలింగ్ బూతులలో సుమారు 1,76,283మంది పిల్లలకు ఈ పోలియో చుక్కలు వేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రధాన కూడళ్ల బస్టాండ్ల ,రైల్వేస్టేషన్, స్థానిక ప్రాథమిక కేంద్రాలు అంగన్వాడీలు మరియు ప్రభుత్వ పాఠశాలలు, గ్రామీణ, పట్టణ శివారు తదితర ప్రాంతాలలో కేంద్రాలను ఏర్పాటు చేసి పిల్లలకు ఉచితంగా పోలియో టీకాలు వేయడం జరుగుతున్నదన్నారు. దాదాపు 200 దేశాలలో పోలియో పూర్తిగా నిర్మూలించబడిందని అయితే ఒకటి లేదా రెండు దేశాల్లో ఇప్పటికీ ఈ వైరస్ ఉండడం వల్ల ప్రపంచం మొత్తం పోలియో రహితంగా మారే వరకు నిరంతర అప్రమత్తత, టీకాల పంపిణీ అవసరమని అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పిల్లలు అంగవైక ల్యాలకు గురికాకుండాకాపాడే విధంగా పల్స్ పోలియో బాధ్యతగా కార్యక్రమాలలో పాల్గొని విజయంతం చేయాలని కలెక్టర్ కోరారు. పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న వారు విధి నిర్వహణలో భాగంగా వ్యాక్సినేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్. మనోజ్ కుమార్ , డిఎం హెచ్ఓ ఫైరోజ బేగం, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, పుట్టపర్తి తహసీల్దార్ సంహిత, సిహెచ్ఐ వన్నప్ప, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యాన్ని కాపాడే ప్రతి అడుగు..

## ఆరోగ్యవంతమైన భారతదేశానికి బలమైన పునాది



పల్స్‌పోలియో చుక్కలను వేస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

అనంతపురం, జూన్ 28 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక కోర్టు రోడ్డులో ఉన్న నెహ్రూ మునిసిపల్ కార్పొరేషన్ పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎంపి అంబికా లక్ష్మినారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవితో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. 0 నుండి 5 సంవత్సరాలలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. ప్రభుత్వం రైల్వే స్టేషన్లు, ఆర్టీసీ బస్టాండ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, నివాస ప్రాంతాలతో పాటు అనేక కేంద్రాల్లో ఉచితంగా పల్స్ పోలియో చుక్కలు అందుబాటులో ఉంచింది. ఈ రెండు చుక్కలు చిన్నారులను పోలియో వంటి అంగవైకల్యానికి దూరంగా ఉంచి వారి భవిష్యత్తును సురక్షితంగా మారుస్తాయి. ఎంతటి పనులు ఉన్నా ఈరోజే మీ 5 సంవత్సరాల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించి, వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు మనమంతా తోడ్పడదాం. ఈ కార్యక్రమంలో అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జశ్వంతరావు, ఎంహెచ్‌వో సునీత, జిల్లా ఇమ్యునైజేషన్ ఇన్‌చార్జ్ డాక్టర్ ప్రసన్న భారతి, డెమో నాగరాజు, హెచ్ఈఓ గంగాధర్, ఏఎస్ఓ ప్రవీణ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# అందరికీ ఆదర్శం శ్రీకృష్ణ దేవరాయలు

**- కాపుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి - శ్రీకృష్ణ దేవరాయల విగ్రహావిష్కరణలో ఎంపి బికె, ఎమ్మెల్యే కందికుంట**



విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



బలిజ సంఘం నాయకులతో కలిసి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే

కదిరి, జూన్ 28 ప్రభాతవార్త

తెలుగు చక్రవర్తి విజయనగర సామ్రాజ్య రాజులు శ్రీకృష్ణ దేవరాయలు అందరికీ ఆదర్శ ప్రియులని హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె.పార్థసారధి, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌లు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ దేవరాయల కాంస్య విగ్రహాన్ని హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె.పార్థసారధి, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేతులు మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి బలిజ సంఘం నాయకులు రమేష్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీకృష్ణ దేవరాయలు ముందు చూపు కలిగిన మహోన్నత వ్యక్తి అని ఆయన హయాంలో ప్రధానంగా మానవ మనుగడకి జీవనాధారమైన రెండు కార్యక్రమాలకు నాంది పలికారన్నారు. గుడులు, గోపురాలు, చెరువులను చూస్తే అందరికీ గుర్తుకు వచ్చేది శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని అభినవ కృష్ణ దేవరాయలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలుస్తూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. బలిజ సంఘం నాయకులు కలిసి కట్టుగా ఉండాలన్నారు. గత ప్రభుత్వంలో బలిజ కులస్తులను మోసం చేశారని విమర్శించారు. ప్రస్తుతం గొడ్డలి పార్టీ నాయకులు మరో ఎత్తు గడకు తెర లేపారని, రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట జరిగే చిన్నపాటి వివాదాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై నెట్టి కాపు కులానికి అంటగట్టాలన్న ప్రయత్నాలు చేస్తున్నారని, వారి ఎత్తుగడలను బలిజలు తిప్పి కొట్టాలన్నారు. అభినవ శ్రీకృష్ణ దేవరాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనుసరిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో హంద్రీనీవా ప్రాజెక్టు కింద ఎ న్నో గొలుసు కట్టు చెరువులనునీటితో నింపుతున్నారన్నారు. చివరకు కదిరికి సమీపంలో ఉన్న పులివెందుల నియోజకవర్గంలో రక్తం పారించిన వైసిపి జగన్ ప్రాంతానికి కదిరి నియోజకర్గం నుంచి హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా చెరువులను నింపి సస్య శ్యామలం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని ఎమ్మెల్యే స్పష్టం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, బిజెపి నాయకులు మిట్టా వంశీకృష్ణ, స్వచ్చాంధ్ర రాష్ట్ర కమిషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, టిడిపిపట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, బలిజ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

**- 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలి : జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్**



చిన్నారులకు పోలియో చుక్కలను వేస్తున్న జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్

అనంతపురం, జూన్ 28 ప్రభాతవార్త బ్యూరో

పోలియో రహిత సమాజమే లక్ష్యంగా సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం కమలానగర్‌లోని రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొని చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. పోలియో రహితసమాజ నిర్మాణమే లక్ష్యమని ఇందుకోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. పిల్లలకు వేయించే ఈ రెండు చుక్కలు వారిని పోలియో బారిన పడకుండా జీవితాంతం రక్షిస్తాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 1623 పోలింగ్ బూతులలో సుమారు 2,83,430 మంది పిల్లలకు ఈ పోలియో చుక్కలు వేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రధాన కూడళ్ల బస్టాండ్ల ,రైల్వేస్టేషన్, స్థానిక ప్రాథమిక కేంద్రాలు అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలలు, గ్రామీణ, పట్టణ శివారు తదితర ప్రాంతాలలో కేంద్రాలను ఏర్పాటు చేసి పిల్లలకు ఉచితంగా పోలియో టీకాలు వేయడం జరుగుతున్నదన్నారు. దాదాపు 200 దేశాలలో పోలియో పూర్తిగా నిర్మూలించబడిందని అయితే ఒకటి లేదా రెండు దేశాల్లో ఇప్పటికీ ఈ వైరస్ ఉండడం వల్ల ప్రపంచం మొత్తం పోలియో రహితంగా మారే వరకు నిరంతర అప్రమత్తత, టీకాల పంపిణీ అవసరమని అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పిల్లలు అంగవైకల్యాలకు గురికాకుండాకాపాడే విధంగా పల్స్ పోలియో బాధ్యతగా కార్యక్రమాలలో పాల్గొని విజయంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కోరారు. పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న వారు విధి నిర్వహణలో భాగంగా వ్యాక్సినేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.శ్రావణి, మున్సిపల్ ఎంహెచ్ఓ సునీత, ఏఎస్ఓ ప్రవీణ్ కుమార్ హెచ్ ఈ ఓనాగలక్ష్మి , పిల్లలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


మంగంపల్లిలో దారుణం 4>>

ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ప్రజావేదిక - ఎమ్మెల్యే

# పోలియో రహిత సమాజ నిర్మాణమే ధ్యేయం... ఎంపీడీవో

**డి.హిరెహాళ్ జూన్ 28 ప్రభాతవార్త**



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీడీవో

చిన్నారులకు పోయిలో చుక్కలు వేద్దాం పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అందుకు ప్రతి యువకుడు, విద్యావేత్తలు, మేధావులు, తల్లి దండ్రులు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణం కు నడుం బిగిద్దామని ఎంపీడీవో దాస్ నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎం.డి.ఓ.వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ సిబ్బందితో మండల కేంద్రంలోని బస్టాండ్, ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ తదితర కాలనీలో ఆయా ప్రాంతాల కేటాయించిన సిబ్బందితో కలిసి 0.5 చిన్నారులకు పోలియో చుక్కలువేసి పోలియో రహిత సమాజం నిర్మిద్దామని ఎంపీడీవో చెప్పారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ ఘనంగా నిర్వహిద్దామని ఎంపీడీవో చెప్పారు. మండల పరిధిలో మొత్తం 3343 మంది చిన్నారులు ఉండగ మొదటి రోజు 3315 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని ఆయన చెప్పారు. మొదటి రోజు 99 శాతం లక్ష్యాన్ని సాధించమని సోమవారం, మంగళవారం మిగిలిన చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 100 శాతం సాధిస్తామని వైద్యాధికారి త తెలిపారు. ఈ సందర్భంగ వాయిద్యాధికారి మాట్లాడుతూ, పోలియో వ్యాధి పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు, భారత దేశవ్యాప్తంగ పోలియో కేసులు నమోదు కావడం లేదని ఇదే తమ విజయానికి తార్కానమని వైద్యాధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకులు గి కాశిరాణి, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాపునాడు రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా యర్రంశెట్టి వెంకట లక్ష్మయ్య నియామకం

**కళ్యాణదుర్గం, జూన్ 28 ప్రభాతవార్త**



వెంకట లక్ష్మయ్య

కాపు, బలిజ, తెలగ, ఒంటరి తదితర ఉపకులాల సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ అభివృద్ధికి కృషి చేస్తున్న కాపునాడు సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా యర్రంశెట్టి వెంకట లక్ష్మయ్య నియమితులయ్యారు. ఈ మేరకు కాపునాడు జాతీయ అధ్యక్షుడు గల్లా సుబ్రహ్మణ్యం నియామక పత్రాన్ని అందజేశారు. సంస్థ అభివృద్ధితో పాటు రాష్ట్రవ్యాప్తంగా కాపునాడు అనుబంధ కమిటీలు, యువ కాపునాడు, మహిళా కాపునాడు, లీగల్ సెల్, మీడియా కో ఆర్డినేటర్లు, కాపు విద్యాభవన్ తదితర విభాగాల సమన్వయంతో సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని నియామక పత్రంలో పేర్కొన్నారు. రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమితులైన యర్రంశెట్టి వెంకట లక్ష్మయ్య మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన కాపునాడు జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సంక్షేమం, ఐక్యత, అభివృద్ధి కోసం సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాపునాడు నాయకులు, సామాజికవేత్తలు, అభిమానులు యర్రంశెట్టి వెంకట లక్ష్మయ్యకు అభినందనలు తెలియజేశారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీటీసీ



చిన్నారులకు పోలో చిక్కులు వేస్తున్న జడ్పిటీసీ గుద్దెళ్ళ నాగరాజు

**కంబదూరు, జూన్ 28, ప్రభాతవార్త**

కంబదూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుద్దెళ్ళ నాగరాజు పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నూతిమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కూడా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు ఆసియా, అశోక్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ అభ్యాస వర్గ కార్యక్రమం



అభ్యసన దృశ్యం

**రాయదుర్గం జూన్ 28 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా విశ్వ హిందూ పరిషత్ యొక్క జిల్లా సమితి సభ్యుల రెండు రోజుల నివాస యుక్త "జిల్లా అభ్యాస వర్గ" ఈనెల 27 28న రాయదుర్గం మండలం మల్లాపురం పరిధిలో వెలసిన విప్రమలై శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఆవరణంలో జరిగినది. ఈ వర్గలో ప్రాంత ప్రసార ఏవం విమర్శ ప్రముఖ భాను ప్రకాష్ గారు, విభాగ కార్యదర్శి పులిచర్ల వేణుగోపాల్ మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా విప్లమలై శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం విశిష్ట ద్వైత విశ్వశాంతి ఆశ్రమం పీఠాధిపతులుఅడియన్ స్వామి దాసన్ రామ్మూర్తి స్వామి విశేషమైన సందేశాన్ని అందించారు ఈ కార్యక్రమంలో విభాగ మాతృ శక్తి సంయోజిక బిందు జిల్లా మాతృ శక్తి సంయోజిక పద్మ కృష్ణమోహన్ జిల్లా ఉపాధ్యక్షులు దేవిరెడ్డిపల్లి రాజేష్ జిల్లా కోశాధికారి హనుమంత రెడ్డి జిల్లా దుర్గా వాహిని సంయోజిక అశ్వినీ రాయదుర్గం ప్రఖండ అధ్యక్షులు మద్దిలేటి సత్యనారాయణ కార్యదర్శి మల్లికార్జున సంఘటనా కార్యదర్శి రామన్న మరియు జిల్లా క్రియాశీల కార్యకర్తలు హాజరయ్యారు.

# నేడు గుమ్మఘట్ట కు విప్ రాక

**గుమ్మఘట్ట జూన్ 28 ప్రభాతవార్త**

నేడు మండల కేంద్రములో ప్రభుత్వ ఆసుపత్రి బిపిఎస్ బ్లాక్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. కావున ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు, అనుబంధ విభాగాల నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మండల కన్వీనర్ కాలువ సన్నన్న పిలుపునిచ్చారు.

# మండలంలో పల్స్ పోలియో విజయవంతం వైద్యాధికారి రాజేష్ కుమార్

**బ్రహ్మాస ముద్రం జూన్ 28 ప్రభాతవార్త**



బొమ్మగాని పల్లెలో పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ రాజేష్ కుమార్

మండల పరిధిలోని గ్రామాల యందు ఈ రోజు జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైనట్టు వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ తెలియ చేసారు. మండల వ్యాప్తంగా 5165 మంది 05 వయస్సు గల పిల్లలు లక్ష్యం కాగా 4642 మంది పిల్లలకు చిన్నారులకు పోలియో చుక్కలు అందించినట్లు ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా 44 పోలియో బూత్‌లు, ఒక మొబైల్ టీం, 176 మంది వ్యాక్సినేటర్లు, నలుగురు రూట్ సూపర్వైజర్ల ద్వారా రవాణా సౌకర్యం లేని జింకలదొడ్డి, భీమన్నకుంట తాటాకుల దొడ్డి, కురవలతోట తదితర మారుమూల ప్రాంతాల్లో స్పైత పోలియో చుక్కలు అందించినట్లు ఆయన తెలిపారు. పల్స్ పోలియో పర్యవేక్షణలో భాగంగా బొమ్మగానపల్లి కన్నేపల్లి రాయల్ దొడ్డి పోలియో బూత్ లను వైద్యాధికారి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు హెల్త్ అసిస్టెంట్లు వైద్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం నిర్మిద్దాం.. డాక్టర్ రమేష్

**గుమ్మఘట్ట జూన్ 28 ప్రభాత వార్త**

చిన్నారులకు పోలియో చుక్కలు వేద్దాం పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అందుకు ప్రతి యువకుడు, విద్యావేత్తలు, మేధావులు, తల్లిదండ్రులు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణం కు నడుం బిగిద్దామని డాక్టర్ రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎం.డి.ఓ.వైద్యాధికారి డాక్టర్ రమేష్, సందేశ్, మండల కన్వీనర్ కాలవ సన్నన్న, ఎంపిడిఓ జయరాములు సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని స్థానిక ఆరోగ్యం కేంద్రం నందు బస్టాండ్, ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, మండల పరిధిలోని వీరాపురం తదితర గ్రామాలు, కాలనీల్లో ఆయా ప్రాంతాల కేటాయించిన సిబ్బందితో కలిసి 0.5 చిన్నారులకు పోలియో చుక్కలువేసి పోలియో రహిత సమాజం నిర్మిద్దామని ఎంపీడీవో చెప్పారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ ఘనంగా నిర్వహిద్దామని గుమ్మఘట్ట పరిధిలో 38 పల్స్ పోలియో బూతుల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ రమేష్ చెప్పారు. మండల పరిధిలో గుమ్మఘట్ట, తాళ్ళకేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మొత్తం 5801మంది చిన్నారులు ఉండగ మొదటి రోజు 5716 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని ఆయన చెప్పారు. మొదటి రోజు 98.5 శాతం లక్ష్యాన్ని సాధించమని సోమవారం, మంగళవారం మిగిలిన చిన్నారులకు పోలియో చుక్కలు వేసి వంద శాతం సాధిస్తామని వైద్యాధికారి డాక్టర్ సందేశ్ షాలోం తెలిపారు. ఈ సందర్భంగ వైద్యాధికారి మాట్లాడుతూ, పోలియో వ్యాధి పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు, భారత దేశవ్యాప్తంగ పోలియో కేసులు నమోదు కావడం లేదని ఇదే తమ విజయానికి తార్కాణమని వైద్యాధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న, ఎంపిడిఓ జయరాములు, డాక్టర్ రమేష్, సందేశ్ షాలోం,ఆరోగ్య సూపర్వైజర్ జి శాంతకుమారి, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్ హెచ్ పీ లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట సవరణ చేసి టెట్ నుంచి మినహాయించండి

**ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వండి ఏపీటీఎఫ్ డిమాండ్**

**కొత్తచెరువు జూన్ 28 ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లా శాఖ ఏపీటీఎఫ్ సబ్ కమిటీ సమావేశం_జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ ప్రసంగిస్తూ పార్లమెంటులో విద్య హక్కు చట్టం సవరణ చేసి టెట్ పరీక్ష నుంచి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు పార్లమెంటులో చట్ట సవరణ చేసేందుకు కేంద్రముపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు టెట్ ను అందరికీ ఒకే విధమైన అర్హత మార్కులతో నిర్వహించాలి 35 శాతానికి అర్హత మార్కులను తగ్గించాలనీ ఏపీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ బి కే ముత్యాలప్ప, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోడూరు శ్రీనివాసులు ఆర్ చంద్ర మాట్లాడుతూ పిఆర్సి కమిషన్ వెంటనే నియమించాలని పెండింగ్ డీఏ లను వెంటనే చెల్లించాలని తక్షణమే 30 మధ్యంతర భృతి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జిల్లాల బై ఫర్గేషన్ కు సంబంధించి సీనియార్టీ లిస్టులను ఎటువంటి పొరపాట్లు లేకుండా చూడాలని ఉపాధ్యాయుల పని సర్దుబాటును జులై 15వ తేదీ రోజున రోలును ప్రామాణికంగా తీసుకొని మోడల్ ప్రైమరీ స్కూల్లో 120 దాటిన వాటికి ఒక పిఎస్ హెచ్ఎం ఐదుగురు ఎస్జీటీ లను కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు పివి మాధవ జిల్లా సబ్ కమిటీ సభ్యులు ఆదిబయన్న,రవీందర్ రెడ్డి శ్రీనివాసులు, భానుప్రియ సంగీత, ఆడిట్ కన్వీనర్ నాగభూషణ ఓబులేసు వెంకటరమణ నాయక్ చంద్రశేఖర తదితరులు పాల్గొన్నారు

# ములకనూరులో పల్స్ పోలియో కార్యక్రమం

**కంబదూరు, జూన్ 28 ,ప్రభాతవార్త**



చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న మాజీ ఎంపీపీ తిమ్మరాజమ్మ

కంబదూరు మండలం ములకనూరు గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మాజీ ఎంపీపీ తిమ్మరాజమ్మ గోవిందు హాజరై ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు వైద్య సిబ్బంది సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొని పోలియో చుక్కలను చిన్నారులకు అందించారు.

# చిన్నారుల ఆరోగ్య రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ఐదేళ్ల లోపు ప్రతి బిడ్డకూ పోలియో చుక్కలు వేయించాలి**

**కొత్త చెరువు జూన్28 ప్రభాత వార్త.**



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న చైర్మన్ పూల శివప్రసాద్.

దేశ భవిష్యత్తు చిన్నారుల ఆరోగ్య భద్రతపైనే ఆధారపడి ఉంటుందని, ఐదేళ్ల లోపు ప్రతి బిడ్డకూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ పిలుపునిచ్చారు. పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొత్తచెరువు పట్టణ పరిధిలోని ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక వైద్య సిబ్బందితో కలిసి చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# వైకాపా కార్యకర్త మృతికి నియోజకవర్గ వైసిపి నేత సంతాపం



నివాళులర్పిస్తున్న వేణురెడ్డి

**లేపాక్షి, జూన్ 28 ప్రభాతవార్త**

లేపాక్షి మండల పరిధిలోని గొంగటిపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాజు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైకాపా నేత వేణురెడ్డి, మండల వైకాపా కన్వీనర్ సయ్యద్ నిసార్అహ్మద్, మండల ఉపాధ్యక్షులు ఆంజనరెడ్డి, తదితరులు గొంగటిపల్లికి వెళ్లి రాజు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజు మృతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. అనంతరం వారు మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని వారు హామీ ఇచ్చారు.

# మండలంలో 4279 మంది చిన్నారులకు పోలియో చుక్కలు

**లేపాక్షి, జూన్ 28 ప్రభాతవార్త**



చిన్నారికి పోలియోచుక్కలు వేస్తున్న దృశ్యం

లేపాక్షి మండల పరిధిలో పోలియో ఆదివారం సందర్భంగా 4367 మంది చిన్నారులకు గాను 4279 మందికి పోలియో చుక్కలు వేసినట్లు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వెంకటచిరంజీవి పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 98 శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. మిగిలిన పిల్లలకు కూడా రెండు రోజుల్లో పోలియో చుక్కలు వేసి వంద శాతం పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సత్యసాయి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ పోలియో కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్‌కుమార్, డిప్యూటీ ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం, సిహెచ్ఓ సీతాలక్ష్మి, లేపాక్షి పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో 98 శాతం పల్స్ పోలియో

## - డాక్టర్ రవి నాయక్

**చెన్నేకొత్తపల్లి, జూన్ 28 ప్రభాతవార్త**




పల్స్‌పోలియో చుక్కలను వేస్తున్న వైద్య సిబ్బంది

చెన్నేకొత్తపల్లి మండలం ఎన్.యస్ గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గ్రామాలలో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ భాగ్యలక్ష్మి మండలంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్యాదిండి గ్రామ సచివాలయం లో జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంను ఆమె సందర్శించారు. పోలియో బ్యాగులను పరిశీలించి ఐస్ ప్యాక్‌లు బాగా ఉన్నాయా అని సిబ్బందిని ఆరా తీశారు. అనంతరం గేట్ ఆసుపత్రిని సందర్శించి పల్స్ పోలియో శాతం మండలంలో ఏ మేరకు జరిగిందని డాక్టర్ రవి నాయక్, డాక్టర్ శాంతిప్రియలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. 98 శాతం వరకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని మొత్తం నాలుగు వేల ఎనిమిదివందల మంది చిన్నారులు ఉండగా 0 నుండి5 సంవత్సరాల వయసు కలిగిన 4700 మందికి పోలియో. చుక్కలు వేసినట్లు డాక్టర్ రవి నాయక్ సమాధానం ఇచ్చారు.



తనిఖీలు చేస్తున్న డిప్యూటీ డి.ఎం.అండ్.హెచ్.ఓ డా.భాగ్యలక్ష్మి

# 5 ఏళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

## - మున్సిపల్ కమిషనర్ ఎం.లక్ష్మీదేవి



పల్స్‌పోలియో కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ లక్ష్మీదేవి

**గుంతకల్లు, జూన్ 28 ప్రభాతవార్త**

5 ఏళ్లలోపు పిల్లలకు తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని మున్సిపల్ కమిషనర్ ఎం.లక్ష్మీదేవి పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆమె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ఆర్టీసి బస్టాండ్, 11వ సచివాలయంలో జరుగుతున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పరిశీలించి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రెండు చుక్కలు పిల్లల నిండు జీవితాలకు రక్షణ కల్పిస్తాయన్నారు. శాశ్వత వికలాంగత్వాన్ని నివారించడమే కాకుండా, రోగ నిరోధక శక్తిని పెంచుతాయన్నారు. అనంతరం ఆమె 10వ వార్డులో పర్యటించి నీటి సమస్యపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. సమస్యను పరిష్కరించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ హరికృష్ణ, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుత్తిలో 90 శాతానికి పైగా పల్స్‌పోలియో



మున్సిపల్ కమిషనర్ పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 28 ప్రభాతవార్త**

గుత్తి మున్సిపాలిటీతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో 90 శాతం నమోదైంది. గుత్తిలో మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా, వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్ప చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో బేతాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 28 పోలియో కేంద్రాల్లో 7026 మంది చిన్నారులకు, గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 38 పోలియో కేంద్రాల్లో 2785 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యం కాగా దాదాపు 90 శాతానికి పైగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్‌వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపాటి నీటి సమస్యను రాజకీయం చేయడం దారుణం

## - తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మోపిడి గోవిందు



గ్రామస్థులతో కలిసి విలేఖరులతో మాట్లాడుతున్న టీడీపీ మండల అధ్యక్షులు మోపిడి గోవిందు

**ఉరవకొండ, జూన్ 28 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మోపిడి గ్రామంలో తాగునీటి సమస్యే లేదని అయితే పడమటి కాలనీకు నీటి సరఫరా చేసే పైప్‌లైన్ వాల్వు స్ట్రక్ కావడంవల్ల రెండు, మూడు రోజులుగా నీటి సరఫరా ఆగిపోతే దాన్ని కూడా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి రాజకీయం చేయిస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మోపిడి గోవిందు ఆరోపించారు. ఆదివారం ఆయన గ్రామంలో స్థానిక ప్రజలతో కలిసి విలేఖరులతో మాట్లాడారు. పడమటి కాలనీకు వెళ్లే పైప్‌లైన్ వాల్వును మాజీ ఎమ్మెల్యే తన అనుచరులతో పగులగొట్టించి వారితోనే రాస్తారోకో చేయించారని ఆరోపించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఏరోజూ మోపిడి గ్రామంలో అభివృద్ధి గురించి పట్టించుకోలేదని నీటి సరఫరా సరిగ్గాలేక ప్రజలు హెచ్ఎల్‌సీ, హంద్రీనీవా కాలువల నుంచి నీళ్లు తెచ్చుకున్న రోజులు కూడా ఉన్నాయన్నారు. 2017లో పడమటి కాలనీకు నాడు ఎమ్మెల్సీగా ఉన్న పయ్యావుల కేశవ్ 5 లక్షల రూపాయలతో ప్రత్యేక తాగునీటి పైప్‌లైన్ వేయించి ట్యాంకులు కట్టించి 24 గంటలు నీటిని అందుబాటులోకి తెచ్చారన్నారు. మండలంలో 21 కోట్ల రూపాయలతో ప్రతి గ్రామానికి ఓహెచ్ఎస్ఆర్‌లు ఏర్పాటు చేయిస్తున్నారని గ్రామంలో కూడా 36 లక్షలతో 60వేల లీటర్ల సామర్థ్యంగల ట్యాంకు నిర్మాణం పూర్తీ అయిందన్నారు. గ్రామంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలోనే జరిగిందన్నారు. గ్రామంలో నీటి సమస్య ఊసే లేదని గ్రామంలో తాగునీటి సమస్య పేరుతో చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. గ్రామ ప్రజలకు పంచాయతీ, సత్యసాయి, పీఏబీఆర్ స్కీమ్‌ల నుండి నీళ్లు పుష్కలంగా వస్తున్నాయన్నారు. హెచ్ఎల్‌సీ బిడ్జీ కూలిపోతే రైతుల కష్టాలను ఏనాడు పట్టించుకోలేదని నేడు మంత్రి పూర్తీ చేయించారన్నారు. అభివృద్ధి విషయం చర్చిద్దామనుకుంటే తాము సిద్ధమని ఎప్పుడైనా రావొచ్చని సవాల్ చేశారు.

# జూలై 2న ఉరవకొండ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

## - సభ్యులు, అధికారులు హాజరు కావాలన్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

**ఉరవకొండ, జూన్ 28 ప్రభాతవార్త**



ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జూలై 2వ తేదీన గురువారం ఉదయం 10.30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎంపీటీలు, జెడ్పీటీసీ, అన్నిశాఖలకు చెందిన మండలస్థాయి అధికారులు తమ శాఖకు సంబంధించిన ప్రగతి నివేదికలతో తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. సమావేశంలో గత సర్వసభ్య సమావేశంలో సభ్యులు అధికారుల దృష్టికి తెచ్చిన సమస్యలపై అధికారులు తీసుకొన్న చర్యలపైన, వివిధ శాఖలు సాధించిన ప్రగతిపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో రెవెన్యూ, పౌర సరఫరాలు, త్రాగునీటి సమస్యలు, ప్రాధమిక విద్య, విద్యుత్, వైద్యం/ఆరోగ్యం, వ్యవసాయం, సూక్ష్మనీటి పారుదల (ఏపీఎంఐపీ), రవాణా, స్త్రీ, శిశు సంక్షేమం, పంచాయతీరాజ్, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఉద్యానశాఖ పశు సంవర్ధక, చిన్ననీటి పారుదల, వెలుగు, రోడ్లు భవనాలశాఖ, గృహనిర్మాణశాఖ, వాటర్ షెడ్స్, ఎక్సైజ్, దేవాదాయ ధర్మాదాయ శాఖలపై చర్చించడం జరుగుతుందని వివరించారు.

# 44 వసంతాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం...



**గుంతకల్లు, జూన్ 28 ప్రభాతవార్త**

గుంతకల్లులోని శ్రీ జగద్గురు పండితారాధ్య ఉన్న తపాఠశాలలో 1981-82 విద్యా సంవత్సరానికి చెందిన 10వతరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వసమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంకు నాటి ఉపాధ్యాయులైన అశ్వర్థ



నారాయణ, జయచంద్రనాథ్ విచ్చేశారు. ప్రస్తుత ఇన్‌చార్జ్ హెచ్ఎం గోపాల్‌రెడ్డి సహకారంతో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 44 సంవత్సరాల అనంతరం కలుసుకున్న స్నేహితులు తమ జీవిత విశేషాలు, కుటుంబ పరిస్థితులు, పిల్లల చదువులు, ఉద్యోగాలు, ప్రస్తుతం ఉన్న హోదాల గురించి పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన అధ్యాపకులను ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. గురువులు అందించిన మార్గదర్శకత్వం, సూచనలు తమ ఎదుగుదలకు ఎంతో దోహదపడ్డాయని కొనియాడారు. సదరు కార్యక్రమం విజయవంతం కావడానికి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ అభినందనీయం. కార్యక్రమంలో నాటి విద్యార్థులు మహబూబ్ బాషా, చాంద్ భాష, వీరబద్రి స్వామి, సెక్షావలి, గులాం హుస్సేన్,యుగంధర్ బాబు, రాజేంద్రప్రసాద్,నాసిర్ హుస్సేన్, లక్ష్మీ ప్రసాద్, హనుమంతు, వెంకటరత్నం, ఎస్ ఏ హాఫీస్, వేణుగోపాల్, బ్రహ్మానంద రెడ్డి, కొండేటి రమేష్, నాగరాజు, గోవిందు, మల్లయ్య, రవుఫ్, జిఎం భాష, రావు సుందర్, ఈశ్వర్, ఎం బద్రీనాథ్, మోహన్, రానోజీరావు తదితరులతో పాటు నాటి మహిళా విద్యార్థినిలు పాల్గొన్నారు.

03ATP28.qxd:03ATP28.qxd 29/06/26 10:25 PM Page 1



## సమాచార హక్కు చట్టం గురించి ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం ముమ్మరం చేయాలి

- బి.లల్యానాయక్ జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు



మాట్లాడుతున్న సమాచార హక్కు ఐక్యవేదిక రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 28 ప్రభాతవార్త

సమాచార హక్కు ఐక్య వేదిక రాష్ట్ర జిల్లా కార్యవర్గ సమావేశం లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో జిల్లా అధ్యక్షులు ఎం.సి బాలన్నకి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బి.లాల్యా నాయక్, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. సమాచార చట్టం సక్రమంగా అమలు పరచాలంటే అధికారులు నిష్పక్షపాతంగా నిబద్ధతతో, ప్రజాస్వామ్య బద్ధంగా, సమయపాలన, అవినీతి నిర్మూలన తదితర పద్ధతులతో అటెండర్ దగ్గర నుండి జిల్లా అధికారులవరకు నీతి నిజాయితీతో పనిచేస్తే సమాజం అభివృద్ధి చెండడానికి అవకాశం ఉంటుంది అని అన్నారు. బాధ్యతగా సమా చార హక్కు ఐక్య వేదిక రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామ కమిటీలు ప్రతిగ్రామ పంచాయితీ సమావేశాలలో విరివిగా పాల్గొనాలని డాక్టర్ సామ్రాట్ కే.బి మధు రాష్ట్ర చీఫ్ సెక్రెటరి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధి కారి రాజా మల్లికార్జున, జిల్లా గౌరవ అధ్యక్షులు కొట్టాల సురేష్, మహిళా జిల్లా అధ్యక్షులు రామకృష్ణమ్మ, నాయకులు జూటూరు రామాంజనేయులు, కే.నాగన్న, కే.ఎస్.రాము, హరి, మహిళా నాయకులు రాధిక, వెంకట్ గౌడ్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యు.టి.యఫ్ పేపర్-1ఏ టెట్ మెటీరియల్

- మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్



టెట్ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 28 ప్రభాతవార్త

యుటిఎఫ్ ఆఫీసులో జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప అధ్యక్షతన రాష్ట్ర, కేంద్రం ప్రచురించిన టెట్ 1ఎను మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రమ్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య, జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వ రయ్యలు పాల్గొన్నారు. డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ.. ఈ మెటీరియల్ ప్రతి ఉపాధ్యాయునికి ఉపయోగపడు తుందని ఉపాధ్యాయులు ఈ మెటీరియల్‌ను బాగా ప్రిపేర్ అయి టెట్ పరీక్షల్లో అందరూ ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఏడు పుస్తకాలను అతి తక్కువ ధరకే రాష్ట్ర శాఖ ఉపాధ్యాయులను దృష్టిలో పెట్టుకొని తక్కువ సమయంలో ఎక్కువ ఉత్తీర్ణత సాధించే విధంగా మెటీరియల్‌ను తయారు చేశారని అన్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్షకు హాజరు అయ్యే ఉపాధ్యాయుల సౌకర్యం కోసం సంబంధిత నిపుణుల చేత తయారు చేయించి ముద్రించిన యూటీఎఫ్ పేపర్ 1ఏ టెట్ మెటీరియల్‌ను ప్రతి ఉపాధ్యాయుడు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహ అధ్యక్షులు రామప్ప చౌదరి, కోశాధికారి రాఘవేంద్ర,రాష్ట్ర కౌన్సిలర్లు గోవిందరాజులు, లింగమయ్య, సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్, శేషావలి, జిల్లా కార్య దర్శులు అర్జున్, ప్రమీల, సంజీవ్ కుమార్, శేఖర్ చంద్రమోహన్, రామాంజనేయులు మండల నాయకులు బందయ్య, నాగరాజు గుప్తా బసవరాజు, అనిల్ కుమార్, తెలుగు పండిట్ అసోసియేషన్ నాయకులు ఎర్రి స్వామి పాల్గొన్నారు.

## వేమన నాటక ప్రదర్శనను జయప్రదం చేద్దాం



గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం, జూన్ 28, ప్రభాతవార్త బ్యూరో

తెలుగు భాషకు, సమాజ వికాసానికి విశేష కృషి చేసిన ప్రజాకవి వేమన జీవితంపై నాటక ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం నాడు వేమన పౌండేషన్ కార్యాలయంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమి, హైదరాబాదు వారిచే వేమన పౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఒకటోవ తేదిన సాయంత్రం లలితకళా పరిషత్‌లో వేమన నాటక ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ అధ్యక్షుడు ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి, కార్యదర్శి డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి, ఆచార్య శంకర్ నాయక్, రవీంద్రారెడ్డి, సభ్యులు కసునూరు శ్రీనివాసరెడ్డి, నాగశేషారెడ్డి, రాహుల్, రవికుమార్‌లు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో టెట్‌పై అవగాహన సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాసులు

కదిరి, జూన్ 28 ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికల పాఠశాలలో ఆదివారం టెట్‌పై ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిలా ్ల అధ్యక్షులు డి.శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులు సుప్రీం కోర్టు తీర్పు మేరకు టెట్ నిర్వాహణ తప్పని సరి అన్నారు. తర్వాత ఉపాధ్యాయులలో టెట్ భూత భయాన్ని దూరం చేయడానికి సులభ పద్ధతిలో పరీక్షకు సంబంధించి ముఖ్యమైన విషయ అంశాలపై అవగాహన కల్పించడానికి కదిరిలో శిక్షణ తరగతులు ప్రారంభించామన్నారు. శిక్షణ తరగతులు 28-6-2026 నుంచి 31-7-2026 వరకు ప్రతి రోజు సాయంత్రం 5:30 నుంచి 8:00 గంటల వరకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో శిక్షణ అందిస్తా మన్నారు. ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి వర్ధన్‌రెడ్డి, ఛాంద్‌బాషా, వర ప్రసాద్, మల్లికార్జున, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ తాహీర్ వలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ఉండదు

అనంతపురం, జూన్ 28 ప్రభాతవార్త బ్యూరో

గౌరవ భారత రాష్ట్రపతి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బుక్కరాయసముద్రం మండలంలోని కేంద్ర విశ్వవిద్యాలయం (సెంట్రల్ యూనివర్సిటీ) స్నాతకోత్సవంలో జూలై 1వ తేదీన పాల్గొనేందుకు వస్తున్నందున, వివిఐపిల పర్యటన కోసం నియమించబడిన అధికారులందరితో ముందస్తు భద్రతా సమన్వయం చేస్తున్నందున, ఈనెల 29వ తేదీన (నేటి) సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ఉండదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలన్నారు. అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్‌కు ఎవరూ రావద్దని తెలిపారు.

## చింతలరాయుని ఆలయంలో ఘనంగా జ్యేష్ఠాభిషేకం



శ్రీదేవి, భూదేవి సమేత చింతలరాయునికి ఊంజల్ సేవ నిర్వహిస్తున్న దృశ్యం, గోపూజ నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జూన్ 28 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయంలో ఆదివారం జ్యేష్ఠాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారి నిజరూప దర్శనం, గోపూజతో కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు మురళీకృష్ణ స్వామి ఘనంగా ప్రారంభించారు. అంకురార్పణ రక్షాబంధన్ 108 కళశారాధన, దేవత ఆహ్వానం, ఆదివాస హోమం పూర్ణాహుతి, శ్రీవారికి 108 కలశములతో సుగంధద్రవ్య వాసన చూర్ణం, పంచగవ్య పంచామృతం, నవరత్న పంచలోహ, వివిధ రకాల మూలికా చూర్ణం, వివిధ రకాల ఫలరసములతో కూడిన జలముతో ఉభయ దేవేరుల సమేత శ్రీచింతలరాయునికి తిరుమంజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారికి రజిత కవచాలంకరణ భూమాల సేవ విహారతులు తులసీదళాలతో సహస్రనామార్చన నైవేద్యము తదితర కార్యక్రమాలను అత్యంత వైభవంగా చేపట్టారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవ, నాదస్వర కొలువు, అన్నమాచార్య ప్రాజెక్టు వారితో అన్నమయ్య సంకీర్తన, వేద పారాయణం, కూచిపూడి నృత్యం, కోలన్న ఆట తదితర కార్యక్రమాలను నిర్వహించారు. తాడిపత్రి ప్రాంతం పాడిపంటలు, వ్యాపారాలతో సమృద్ధిగా ఉండాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

## పుట్లూరు మండలంలో 99.5 శాతం పోలియో చుక్కల లక్ష్యం పూర్తి



చిన్నారికి పోలియోచుక్కలు వేస్తున్న డాక్టర్ శ్రీవాణి

పుట్లూరు, జూన్ 28 ప్రభాతవార్త

పుట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పల్స్ పోలియో కార్యక్రమంలో 99.5 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 3,192 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించగా అందులో 3,176 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు ఆమె వెల్లడించారు. దీంతో 99.5 శాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి తల్లిదండ్రులు స్వచ్ఛందంగా సహకరించి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం అభినందనీయమని డాక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి సిబ్బంది, సహకరించిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ శ్రీవాణి కృతజ్ఞతలు తెలిపారు.

## పోలియో రహిత సమాజానికి కృషి చేయాలి

- టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజనేయులు

యల్లనూరు, జూన్ 28 ప్రభాతవార్త



చిన్నారికి పోలియోచుక్కలు వేస్తున్న టిడిపి మండల కన్వీనర్

పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ దొడ్లో రామాంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారికి పోలియోచుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. మొత్తం 17 పోలియో బూతులతో పాటు రెండు మొబైల్ వాహనాల ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండల వ్యాప్తంగా 1433 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి వుండగా 1370 మంచి చిన్నారులకు పోలియోచుక్కలు వేసి 95 శాతం నమోదు చేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ లోకేష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సు ఢీకొని యువకుడు మృతి

పుట్లూరు, జూన్ 28 ప్రభాతవార్త

పుట్లూరు మండలం ఏ.కొండాపురం గ్రామ శివారులో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కట్టుబడి నారాయణస్వామి (30) అనంతపురం నుంచి తాడిపత్రి వైపు మోటర్‌సైకిల్‌పై వస్తుండగా ఏ.కొండాపురం గ్రామ సమీపంలోకి రాగానే తాడిపత్రి నుంచి అనంతపురం వైపు వెళుతున్న ఆర్టీసి బస్సు నిర్లక్ష్యంగా, అతివేగంగా వచ్చి మోటర్‌సైకిల్‌ను ఢీ కొట్టినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో నారాయణస్వామికి తీవ్ర రక్తగాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ సురేంద్రబాబు తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి

- ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

అనంతపురం కలెక్టరేట్ జూన్ 28 ప్రభాతవార్త



ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు ఆ సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా , తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వ ద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. అలాగే సోలార్ ప్యాంటును పరిశీలించారు.సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 వరకు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చునని తెలియజేశారు.తిరుపతి: 8712652679, చిత్తూరు: 7993147979, నెల్లూరు: 08612320427, అన్నమయ్య: 9440817449, కడప: 08562242457, కర్నూలు: 7382614308 ,నంద్యాల: 7382618976, అనంతపురం: 9154790350 ,శ్రీసత్యసాయి జిల్లా 9963707847, ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అగ్రగణ్యుడు ఛత్రపతి శివాజీ

- ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం

పామిడి, జూన్ 28 ప్రభాతవార్త



ఛత్రపతి శివాజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న హిందువులు.

హిందూ ధర్మాన్ని, సంస్కృతిని సమాజాన్ని సంరక్షించిన వారిలో అగ్రగణ్యుడుగా పేరు గాంచిన వీరుడు ఛత్రపతి శివాజీ అని రాష్ట్రీక స్వయం సేవక్ సంఘ్ ఖండ ప్రచారక్ విశ్వనాథ్ కొనియాడారు. హిందూ సామ్రాజ్య దినోత్స వాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ సరస్వతీ విద్యామందిరం నందు ఆది వారం హిందు వులతో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆద్వర్యం లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వ హించారు. భారతీయుల ఆత్మ గౌరవానికి శాశ్వత చిహ్నం హిందూ సామ్రాజ్య దినోత్సవం అన్నారు. దేశభక్తి సంస్కృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ఛత్రపతి శివాజీ పట్టాభిషేకాన్ని పురస్కరించుకు హిందూ సామ్రాజ్య దినోత్సవ వేడుకలను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, హిందూ సంస్థలు జరుపుకుంటాయని తెలియ జేస్తూ శతాబ్దాల విదేశీ పాలనకు వ్యతిరేకంగా స్వతంత్ర హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన విజయానికి ఇది ప్రతీక అని వివరించారు. అనంతరం ద్విచక్ర వాహనాల ర్యాలీని చేపట్టిన హిందువులు పట్టణంలోని ఛత్రపతి శివాజీ విగ్రహా నికి పూలమాలలతో నివాళులు అర్పిస్తూ హిందూ సంస్కృతి పరిరక్షణకు ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జోజోడే కుమార్, పత్రా శ్రీనివాసులు, చౌడయ్య, అంగజాల మంజూనాథ్, రాజశేఖర్‌గౌడ్, పవన్‌కుమార్, సుబ్రమణ్యం, శివకుమార్, కార్తీక్, నరేంద్ర, నల్లపరెడ్డి, బాలనారాయణగుప్తా. గంగాధర్, రవి, హిందువులు పాల్గొన్నారు.

## రెండు పోలియో చుక్కలు చిన్నారి జీవితానికి రక్షణ

- ఎద్దులపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సుధాకర్



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న జనసేనపార్టీ నాయకులు

పామిడి, జూన్ 28 ప్రభాతవార్త

రెండు పోలియో చుక్కలు చిన్నారికి జీవితాంతం రక్షణగా నిలుస్తుందని ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. జాతీయ పల్స్‌పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల వ్యాప్తంగా 46 కేంద్రాల్లోని 5210 మంది చిన్నారులకు ఒకేరోజు పోలియో చుక్కలు వేయటమే లక్ష్యంగా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ ఆద్వర్యంలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయిద్దాం.. పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. దేశంలో పోలియో మహమ్మారిని నిర్మూలించటానికి ప్రభుత్వం చేపట్టన ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమమే 'పల్స్‌పోలియో' అని 0-5 ఏళ్ళలోపు పిల్లలందరికీ ఒకేరోజు పోలియో చుక్కలు వేయటమే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇదిలావుండగా జి.కొట్టాల పల్స్‌పోలియో కేంద్రంలో జనసేనపార్టీ నాయకులు కోయిలదిన్నె సూర్యనారాయణ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పిల్లల భవిష్యత్తు ఆరోగ్యవంతంగా ఉండాలంటే పల్స్‌పోలియో కార్యక్రమంలో ప్రతిఒక్కరూ బాగస్వాములు కావాలంటూ ప్రతి చిన్నారి చిరునవ్వు కోసం పోలియోను శాశ్వితంగా దూరం చేద్దామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో పిహెచ్‌సి సూపర్‌వైజర్లు శ్రీరామ్‌రెడ్డి, సుధాకర్, ఎంఎల్‌హెచ్‌పీలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆరోగ్య, ఆశా, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

అనంతపురం రూరల్ జూన్ 28 ప్రభాతవార్త



పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం.

పోలియో నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని, నిండు జీవితానికి రెండు చుక్కలని కావున ప్రతి ఒక్క తల్లిదండ్రి జీరో నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని టిడిపి నాయకులు తెలిపారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు ఆదివారం అనంతపురం రూరల్ మండలం సిండికేట్ నగర్ లో గవర్నమెంట్ స్కూల్ లో నిర్వహించిన పోలియో చుక్కలు కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్, జింకా సూర్యనారాయణ, నూర్ భాషా దూదేకుల సాధికార కమిటీ అధ్యక్షులు డి అల్లీపీరా, కురుబ సంఘం మండల అధ్యక్షులు బండి ఈశ్వరయ్య పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలని ప్రతి ఒక్క తల్లిదండ్రులు జీరో నుంచి ఐదు సంవత్సరాల లోపు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించు కోవాలన్నారు. ఆదివారం ఇంకా ఎవరైనా పోలియో చుక్కలు వేయించు కోకపోతే సోమవారం తిరిగి మళ్లీ వేయించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కట్టకిందపల్లిలో ఘనంగా మొహరం వేడుకలు



గ్రామంలో పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, జూన్ 28, ప్రభాత వార్త

అనంతపురం రూరల్ మండలం కట్టకింద పల్లి గ్రామంలో మొహరం వేడుకలు ఆదివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వ హించారు. పీర్ల ఈ వేడుకలకు గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులు పీర్ల వద్ద చక్కెర చదివింపులు నిర్వ హించి, తమ మొక్కులు చెల్లించుకున్నారు. పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆదివారం పీర్లను జలదికి తరలించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. వేడుకలు ప్రశాంతంగా, భక్తిపూర్వక వాతావరణంలో కొనసాగాయి.

## నిండు జీవితానికి రెండు చుక్కలు



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ సునీత

బుక్కరాయసముద్రం జూన్ 28 ప్రభాతవార్త

నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలనిఎంపీపీ దాసరి సునీత అన్నారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ ఆదేశాల మేరకు ఆదివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం పెద్దమ్మ గుడి దగ్గర ఉన్న పల్స్ పోలియో బూతును వారు ప్రారంబించి 0-5 పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఇ.బి దేవి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిని ప్రసన్న భారతి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, జిల్లా ఐసిడిఎస్ ఇన్‌చార్జి పిడి సాజిదా, సిడిపిఓలు లలితమ్మ, డాక్టర్ తెహరొన్నిసా, డాక్టర్ షర్మిల, ఇన్‌చార్జి ఎంపిడివో సదాశివా, పంచాయితీ కార్యదర్శి టి.పెద్ద శ్రీనివాసులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యరాలు మనేరు కొండమ్మ, ఆశావర్కర్లు తదితిరులు పాల్గొన్నారు. బుక్కరాయసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్బంగా 0-5 పిల్లల టార్గెట్ 4841 మంది చిన్నారులకు గాను 4763 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసి 98.38 శాతం పూర్తి చేయడం జరిగింది.

## 2889 మంది చిన్నారులకు పోలియో చుక్కలు

అమడగూరు, జూన్ 28 ప్రభాతవార్త



చిన్నారికి పోలియోచుక్కలు వేస్తున్న దృశ్యం

అమడగూరు మండల వ్యాప్తంగా ఆదివారం జరిగిన పల్స్‌పోలియో కార్యక్రమంలో 2889 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ అపర్ణ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ అమడగూరు మండల వ్యాప్తంగా 0-5 సంవత్సరాల పిల్లలు 2955 మందికి గాను 2889 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో అవసరమని, ఇంకా ఎవరైనా పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోకపోతే సమీప ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి తప్పనిసరిగా వేయించుకోవాలని వైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమం వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తా

- సంస్థాగత నిర్మాణ కమిటీ సభ్యులు కొత్తచెరువు నాగ విశ్వనాథ్

అనంతపురం కల్చరల్, జూన్ 28 ప్రభాతవార్త

ఇచ్చిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని నూతనంగా సంస్థాగత నిర్మాణ కమిటీ సభ్యులుగా ఎన్నికైన కొత్తచెరువు నాగ విశ్వనాథ్ పేర్కొన్నారు. తాజాగా జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా వేసిన సంస్థాగత నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీలో చోటు కల్పించినందుకు కొత్తచెరువు నాగ విశ్వనాథ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాగ ద్వేషాలకు తావు లేకుండా అధినేత పవన్ కళ్యాణ్ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శకంగా చిత్తశుద్ధితో పనిచేస్తానని నాగ విశ్వనాథ్ తెలి పారు. తనకు ఈ అవకాశం వచ్చేందుకు సహకరించిన జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం పార్లమెంట్ నియోజక వర్గం కమిటీ చైర్మన్ వేములపాటి అజయ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూనే అన్ని విధాల తమ సహాయ సహకారాలు అందిస్తామని అజయ్ మార్గదర్శకంలో పయ నించి సమర్థవంతమైన నాయకత్వంతో కూడిన జిల్లా కమిటీ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

## 10,050 మంది చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం



పోలియో చుక్కలు వేస్తున్న కమిషనర్ శివరామకృష్ణ

తాడిపత్రిఅర్బన్, జూన్ 28 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమంలో 10,050 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, అంబేద్కర్ నగర్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ సుమన్ తెలిపారు. పట్టణ పరిధిలో మొత్తం 11,107 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యం పెట్టుకోగా, తొలి రోజు 10,050 మందికి చుక్కలు వేసి 90 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు. తాడిపత్రి అర్బన్ పరిధిలో ఆర్టీసి బస్టాండ్, రైల్వే స్టేషన్, సీబీ రోడ్డు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 150 మంది మున్సిపల్, అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అలాగే రూరల్ పరిధిలో 6,555 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా, 6,151 మందికి చుక్కలు వేసి 94 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఇందుకోసం 60 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయగా, 256 మంది అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లావణ్య, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలియో సంపూర్ణంగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

**రాయదుర్గం జూన్ 28 ప్రభాతవార్త**

ప్రతి చిన్నారికి సంపూర్ణ ఆరోగ్య రక్షణ కల్పించాలనే సంకల్పంతో దేశంలో పోలియోను సంపూర్ణంగా నిర్మూలించడమే ప్రభుత్వం లక్ష్యం అనిఆ దిశగానే ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని 13వ వార్డు డిపియిపి పాఠశాలలో ఆదివారం చిన్నారులకు ఆయన పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సమాజ భవిష్యత్తు చిన్నారుల ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందన్నారు. పోలియో ఒకప్పుడు చిన్నారుల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేసిందన్నారు. ప్రభుత్వాల కృషి, వైద్య సిబ్బంది సేవలు, ప్రజల భాగస్వామ్యంతో దేశం పోలియో నిర్మూలన దిశగా గొప్ప విజయాన్ని సాధించిందన్నారు. ఆ విజయాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవడం ఇప్పుడు మనందరి బాధ్యతన్నారు. 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయించడం తప్పనిసరన్నారు. ఇప్పటికే టీకాలు వేయించుకున్న పిల్లలకు కూడా పల్స్ పోలియో చుక్కలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం కేవలం ఆరోగ్య కార్యక్రమంగా కాకుండా, భవిష్యత్ తరాలను వికలాంగత నుంచి రక్షించే సామాజిక బాధ్యతగా చూస్తోందని వివరించారు. ప్రతి ఒక్క చిన్నారికి తప్పనిసరి పోలియో చుక్కలు వేయించాలన్న లక్ష్యంతో అధికారులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. తల్లిదండ్రులు అపోహలు, సందేహాలకు తావు ఇవ్వకుండా సమీప పోలియో కేంద్రాలకు పిల్లలను తీసుకెళ్లి చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంఛార్జి నాగరాజు నాయక్, మాజీ కౌన్సిలర్ నటకశాల హనుమంతు, మోపురి అశోక్, ప్రధాన కార్యదర్శి అగ్రహారం కిరణ్ కుమార్, మల్లికార్జున, ప్రహ్లాద, బట్టి తిప్పేస్వమి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ప్రజావేదిక - ఎమ్మెల్యే

**మడకశిర టౌన్ జూన్ 28 ప్రభాతవార్త**



ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం లో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండముల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్,ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ నియోజకవర్గంలో నలుమూలల నుండి ప్రజల అర్జీలను, వినతులను, ప్రత్యక్షంగా ఎమ్మెల్యే రాజు స్వీకరించి కేవలం వినతులు తీసుకోవడమే కాకుండా సత్వర పరిష్కారం దిశగా సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశామని ఎమ్మెల్యే అన్నారు. అధికారులు, నాయకులు కలిసి కట్టుగా ఉంటూ పార్టీలకు అతీతంగా గ్రామాల అబివృద్ధే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు.ప్రజలు. తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



బి ఎల్ ఓ లకు సూచనలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**బుక్కపట్నం , జూన్ 28, ప్రభాతవార్త**

ఓటర్లజాబితా ప్రత్యేకసవరణ కార్యక్రమంలో భాగంగా బుక్కపట్నం సచివాలయంలో జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను శ్రీ సత్యసాయి జిల్లాఎన్నికలఅధికారి, జిల్లాకలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్న డేటా ఎంట్రీ, స్కానింగ్, వెరిఫికేషన్ మరియు ఎన్యూమరేషన్ ఫారాల అప్‌లోడింగ్ ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఓటర్ల నమోదు, సవరణల డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎటువంటి తప్పులు లేకుండా వంద శాతం ఖచ్చితత్వాన్ని పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. డేటా ఎంట్రీ, వెరిఫికేషన్ సమయంలో అత్యున్నత నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. భారతదేశ ఎన్నికల కమిషన్ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, నిర్ణీత కాలపరిమితిలోగా ఈ డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని బి.ఎల్.ఓలు, ఎ.ఇ.ఆర్.ఓలు,ఇ.ఆర్.ఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

### పోలియో చుక్కలు వేస్తున్న అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న దృశ్యం

**బెళుగుప్ప జూన్ 28ప్రభాత వార్త**

బెలుగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లోని హ నిమిరెడ్డిపల్లి గ్రామంలో పోలియో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని అడిషనల్ డైరెక్టర్ అనిల్ కుమార్, ..అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (Additional DMHO) డా. శ్రీనివాస్ రెడ్డి, కోఆర్డినేటర్ కిషోర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆడిషన్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ , చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు) అనంతరం పోలియో బూత్‌లో ఏర్పాట్లు, చిన్నారుల నమోదు, వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించి సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖిఖిపుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయించాలిఖిఖి అని సూచించారు. బెలుగుప్ప మండలానికి సంబంధించి మూడు రూట్లు,ముగ్గురు సూపర్వైజర్లు, మొబైల్ టీం, ట్రాన్సిట్ పాయింట్స్ రెండు 35 బూతులు, మనకు ఇచ్చిన టార్గెట్ 4487, వేసినది4382 మంది పిల్లలకు వేయడం జరిగినది 97 అయినది బెలుగుప్ప మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక, డాక్టర్ హిమబిందు, డాక్టర్ రిషి మాట్లాడుతూ ఆన్లైన్ టార్గెట్ ను 100 చేయవలెనని తెలిపినారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్, సి హెచ్ ఓ జి, పద్మావతి, విజయ్ కుమార్ ఎం పి హెచ్ ఓ, వెంకటరమణ, జాఫర్ నాగమణి తివిలీళీ, లీలిబీశిళీ, తిజూజూళీ, తిళీబీతిళీ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది అలాగే, పోలియో చుక్కలు వేసిన ప్రతి చిన్నారి వివరాలను వెంటనే ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత భారతదేశ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

## దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ బి.కె పార్థసారథి



బీర లింగేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న ఎంపీ బీకే పార్థసారథి

**పెనుకొండ జూన్ 28 ప్రభాతవార్త**

హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి ఆదివారం పార్లమెంట్ పరిధిలోని వివిధ దేవాలయాల సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మడకశిర రూరల్ మండలం చందకచర్ల ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బికే పార్థసారథి కి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిగి మండల కేంద్రంలోని శ్రీ బీరులింగేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ ఎంపీపీ సత్యనారాయణ,గుట్టూరు మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళకు వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే రాజు



రామాంజి నమ్మ కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు.

**మడకశిర టౌన్ జూన్ 28 ప్రభాతవార్త**

మడకశిర పట్టణానికి ఏడవ వార్డు కు చెందిన రామాంజి నమ్మ అనే పేద మహిళకు చేతికి ఇన్ఫెక్షన్ కావడంతో హిందూపురం పట్టణంలో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది ఆమె కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దృష్టికి ఆమె అనారోగ్యంతో హిందూపురంలో చికిత్స పొందుతుంది ఏదైనా మాకు సహాయం చేయండి అంటూ ఎమ్మెల్యే రాజు దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి హిందూపురంలో డాక్టర్లకు చరవాణి ద్వారా మాట్లాడి ఆమెకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రామాంజనమ్మ కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయలు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం రామాంజి నమ్మ, ఆమె కుటుంబ సభ్యులందరూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలియో చుక్కలు వేయిద్దాం అంగవైకల్యాన్ని తరిమేద్దాం

### జిల్లా వైద్యశాఖ అధికారి ఫిరోజ్ బేగం



పోలియో పై సిబ్బందికి సూచనలు, సలహాలు ఇస్తున్న జిల్లా వైద్యాధికారి

**తాడిమర్రి జూన్ 28 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని గ్రామాలలో అప్పుడే పుట్టిన బిడ్డల నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించి పోలియో మహమ్మారిని తరిమికొడదామని సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫిరోజ్ బేగం పిలుపునిచ్చారు.



పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న తాడిమర్రి వైద్య అధికారులు

ఆదివారం మండల వ్యాప్తంగా నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని ప్రతి ఇంటికి వెళ్లి చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా సుమారు 2025 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగిందని మిగిలిన 60 మంది చిన్నారులకు త్వరలో పోలియో చుక్కలు వేయించి 100 శాతం పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు హరిత, గోవర్ధన్ నాయుడు, పీహెచ్ఎన్ లక్ష్మీదేవి, ఎం పి హెచ్ ఎస్ రాంకుమార్, ఎం పి హెచ్ ఎ లు జానకిరామ్, హర్షవర్ధన్ రెడ్డి, తో పాటు ఏఎన్ఎం లు,అంగన్వాడి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం - ఎమ్మెల్యే కందికుంట



చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, జూన్ 28 ప్రభాతవార్త**

పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపు నిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఏరియా ప్రభుత్వ వైద్య శాలలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు ఎమ్మెల్యే స్వయంగా పోలియో చుక్కలు వేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.. పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యమని ఇందుకోసంప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. చిన్నారులకు వేయించి ఈ రెండు చుక్కలు వారిని పోలియో భారిన పడకుండా జీవితాంతం రక్షిస్తాయన్నారు. కేంద్ర, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలు 0-5 సంవత్సరాలలోపు పిల్లలందరికి ప్రాణాంతక వ్యాధుల నుంచి శాశ్విత రక్షణ కల్పించడానికి పల్స్ పోలియో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో లాంటి ప్రమాదకరమైన వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించాలి

### ... ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

**మడకశిర టౌన్ జూన్ 28 ప్రభాతవార్త**



చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

పోలియో లాంటి ప్రమాదకర వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించేందుకు ఈ పోలియో కార్యక్రమం కీలకమని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలు, తెలిపారు. మడకశిర పట్టణంలోని 7,17, తదితర వార్డు లలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, బాలల హక్కుల మెంబర్ శ్రీనివాస్ మూర్తిలు చిన్నారులకుపల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ : ఐదేళ్ల లోపు బాల బాలికలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ మంజువాణి. డాక్టర్ లు నరేష్.శృతి. రాష్ట్ర వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్. జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర. ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు. మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయుడు. మాజీ కౌన్సిలర్లు ఉమా శంకర్. వెంకట లక్ష్మమ్మ. మేఘన రమేష్. విక్రమ్. మండల కన్వీనర్ నాగరాజు. కో క్లస్టర్ రవి బిజెపి నాయకుడు పురుషోత్తం. జనసేన నాయకుడు వెంకటేష్ గుప్తా. స్థానిక నాయకులు. కార్యకర్తలు. వైజాగ్ రమేష్. బుల్లెట్ శంకర. వైద్య ఆరోగ్య సిబ్బంది అనిత. ఆశ వర్కర్లు. పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణము అందరి బాధ్యత

### పోలియో చుక్కలు ప్రారంభించిన ఆర్డీఓ ఆనంద్ కుమార్



పోలియో చుక్కలు వేస్తున్న ఆర్డీఓ ఆనంద్ కుమార్

**పెనుకొండ జూన్ 28 ప్రభాతవార్త**

పోలియో రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యతని పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ తెలిపారు. పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రి నందు5 సంవత్సరముల లోపు వయసు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ఆర్డిఓ ఆనంద్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో లేని సమాజ నిర్మాణం కు అందరూ కృషి చేయాలని తెలిపారు. ఐదు సంవత్సరంల లోపు పిల్లలు ఉన్న తల్లితండ్రులు తమ పిల్లల ఆరోగ్యం కోసం రెండు పోలియో చుక్కలు వేయించుకోవాలని తెలిపారు. పట్టణ పరిధిలో పోలియో చుక్కలు వేసే 15 పోలియో చుక్కలు కేంద్రాలు ఏర్పాటు చేసి, 2500 మందికి పిల్లలకు పోలియో చుక్కలు వేసే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రెహాన, డాక్టర్ ఉదయ్ కిరణ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జనార్దన్ రెడ్డి, చంద్రశేఖర్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, టిడిపి పట్టణ అధ్యక్షురాలు రమణమ్మ , టిడిపి నాయకులు, ప్రభంజన్ స్వామి, చంద్రకాంతమ్మ, బిజెపి నాయకులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మంగంపల్లిలో దారుణం..

### - ఇనుప రాడ్డుతో దాడి చేసి భార్యను కడతేర్చిన భర్త
### - తల్లిని కోల్పోయిన ఇద్దరు పిల్లలు..
### - గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు



మృతురాలు మమత ఫైల్ ఫోటో

**శెట్టూరు, జూన్ 28 ప్రభాతవార్త**

మండలంలోని మంగంపల్లి గ్రామంలో ఆదివారం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాలు, మద్యం మత్తు కలిసి ఓ కుటుంబాన్ని విషాదంలోకి నెట్టాయి. మమత అనే మహిళను ఆమె భర్త తిప్పేస్వామి మద్యం సేవించటానికి డబ్బులు ఇవ్వలేదని ఇనుప రాడ్డుతో దాడి చేసి అతి దారుణంగా హత్య చేసిన ఘటన స్థానికంగా సంచలనం రేపింది. సమాచారం అందుకున్న గ్రామస్థులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, ఎస్సై సుమన్ ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక విచారణలో మద్యం సేవించేందుకు డబ్బుల ఇవ్వలేదనే విషయంలో భార్యాభర్తల మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలుస్తోంది. ఆ వాగ్వాదం కాస్తా ఘర్షణగా మారి చివరకు హత్యకు దారి తీసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై సీఐ నీలకంఠ విచారణ చేపట్టగా, నిందితుడు పరారీలో ఉన్నట్లు సమాచారం. కేసు నమోదు చేసిన పోలీసులు అతని కోసం గాలింపు చర్యలు చెప్పట్టారు. మృతురాలు మమతకు ఒక కుమార్తె ఐశ్వర్య, ఒక కుమారుడు అభిషేక్ ఉన్నారు. తల్లి మృతితో ఇద్దరు చిన్నారులు అనాథలుగా మారడం గ్రామస్థులను కన్నీరు పెట్టించింది. మంగంపల్లి గ్రామమంతా విషాద ఛాయలు అలుముకున్నాయి.

## "సర్" సర్వేను పర్యవేక్షించిన రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్

### - మందలపల్లి, బూదిలి బూత్‌ల విజిట్‌లో ఆర్డీఓతో తహాశీల్దార్ మధునాయక్

**గోరంట్ల, జూన్ 28 ప్రభాతవార్త**

"సర్" ఓటర్ల సమగ్ర సర్వేను వేగవంతం చేయాలని పెనుకొండ ఆర్డీఒ ఆనంద్‌కుమార్ బిఎల్‌ఓలకు సూచించారు. ఆదివారం మండలంలోని పలు ప్రాంతాల్లో అయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మండల తహశీల్దార్ మధునాయక్ ఉన్నారు. పెనుకొండ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ 158 పెనుకొండ, గోరంట్ల మండలంలోని మందలపల్లి బూత్ నెంబర్ 226 మరియు బూడిదగడ్డపల్లి బూదిలి పిఎస్ నెంబర్ 211ను విజిట్ చేసి సర్ డిస్ట్రిబ్యూషన్ మరియు ఎన్యూమరేషన్‌పై బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. అదేవిధంగా గ్రామస్తులతో మాట్లాడి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్క ఓటరు బూత్ లెవెల్ అధికారి ఇచ్చినటువంటి ఫారంను నింపి ఫోటోలు అతికించి సంతకం చేసి తిరిగి బిఎల్‌ఓలకు ఇవ్వాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు, గ్రామస్తులు, తహాశీల్దార్, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పరిశీలిస్తున్న దృశ్యం →

